**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.03-11-2021.**

**దీపావళి పండుగ సందర్భంగా నగర ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు**

ది.04.11.2021వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా విజయవాడ నగర ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు పండుగ రోజున ఇళ్ళవద్దనే ఉంటూ దీపాలను వెలిగించి ఆనందంగా పడుగను జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మరియు కోవిడ్-19 దృష్ట్యా గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే కాల్చాలని, క్రాకర్స్ కాల్చే సమయంలో పిల్లలు మరియు పెద్దలు శానిటైజర్ ఉపయోగించవద్దని, ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా అనందోత్సాహలతో దీపావళి పండుగను జరుపుకోవాలని పోలీస్ కమీషనర్ గారు సూచించారు.

విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ నెం.101కు గాని, డయల్ 100కు గాని, పోలీస్ వాట్సాప్ నెం.7328909090కు గాని సమాచారం అందించాలన్నారు.

--xx--